క్లుప్తంగా

నేడు ఉచిత వైద్యశిబిరం

యాదమరి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో తిరుపతి రమాదేవి ఆస్పత్రి వైద్యులచే ఉచితంగా వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు వరకు వైద్యనిపుణులచే ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అరగొండలో శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి


శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి నివాళి

తవణంపల్లె: మండలంలోని అరగొండలో మంగళవారం శ్రీకృష్ణదేవరాయలు 494 వర్ధంతిని నిర్వహించారు. అరగొండలోని పాత బస్టాండులో శ్రీ కృష్ణదేవరాయల విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పూజలు చేసి గజమాల వేసి నివాళులర్పించారు. ఈశ్వరశెట్టి, గిరీష్, నారాయణ, సుబ్బయ్య, గోవిందమ్మ, గోపాలశెట్టి పాల్గొన్నారు.

గాయపడ్డ యువకుడి మృతి

పూతలపట్టు: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. రంగంపేట క్రాస్ వద్ద పీలేరుకు చెందిన రామ్‌గవాస్కర్ కారులో చిత్తూరు నుంచి ఇంటికి వెళుతుండగా, ఎదురుగా వస్తున్న బైకును ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న నవీన్‌కుమార్‌కు తీవ్రగాయాలై చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నవీన్‌కుమార్‌ను తిరుపతికి తరలించగా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు.

కృష్ణా జలాల పంపిణీలో కేంద్రం మోసం


పోస్టర్లను విడుదల చేస్తున్న నేతలు

చిత్తూరు కార్పొరేషన్: కృష్ణా జలాల పంపిణీ అంశంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మోసం చేస్తోందని సీపీఐ నాయకులు ఆరోపించారు. మంగళవారం స్థానిక గాంధీ విగ్రహం వద్ద కడపలో బుధవారం జరగనున్న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పోస్టర్లను విడుదల చేసి మాట్లాడారు. తెలంగాణలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కృష్ణా జలాల పునఃపంపిణీపై గెజిట్ విడుదల చేశారన్నారు. దీనివల్ల రాయలసీమ ప్రాంతాలకు నీరందక తీరని నష్టం వాటిల్లుతుందని వివరించారు. నేతలు నాగరాజన్, మణి, బాలాజీరావు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

గుడిపాల: బాలిక అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌చార్జ్ ఎస్ఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని చిత్తపార గ్రామానికి చెందిన బాలిక(17) గుడిపాలలోని ఓ కళాశాలలో ఇంటర్ మీడియెట్ సెకండియర్ చదువుతుంది. మంగళవారం ఉదయం కాలేజీకి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరింది. కళాశాలకు రాకపోవడంతో యాజమాన్యం యువతి ఇంటికి ఫోన్ చేసి ఎందుకు రాలేదని అడిగారు. దీంతో తల్లిదండ్రులు వెతకడం ప్రారంభించారు. బంధువుల ఇళ్లు, పలుచోట్ల గాలించినా ఆచూకీ తెలియలేదు. దీంతో సాయంత్రం యువతి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. చిత్తపార గ్రామానికి చెందిన ఓ వ్యక్తిపై అనుమానం ఉన్నట్లు వారు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చౌడేపల్లె: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.60 లక్షలను మంగళవారం చెక్కుల రూపేణా పంపిణీ చేశారు. వివరాలు.. చారాల పంచాయతీ ఓడులపేటకు చెందిన ఏ.శివశంకర్‌రెడ్డి రూ.1.75 లక్షలు, చారాలకు చెందిన ఆర్.వెంకట శివశంకర్‌రెడ్డి రూ.85 వేలు మంజూరైంది.

చిత్తూరు: వైద్యశిబిరంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు


పూతలపట్టు: జగనన్న ఆరోగ్య సురక్ష కిట్‌ను చూపిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు


దిగువమాఘంలో స్టాల్‌ను పరిశీలిస్తున్న జేసీ శ్రీనివాసులు


ఆరోగ్య సురక్ష.. ప్రజలకు శ్రీరామరక్ష

చిత్తూరు అర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష అని చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. చిత్తూరు 9వ వార్డు సచివాలయం పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ ఎస్ అముద, డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్ పరిశీలించారు. పలువురికి మందులు, జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఐసీడీఎస్, మెప్మా స్టాల్స్‌ను ఎమ్మెల్యే పరిశీలించారు. సహాయ కమిషనర్ గోవర్ధన్, స్థానిక కార్పొరేటర్ భాగ్యలక్ష్మి, ఎంహెచ్ఓ డా. లోకేష్, సీఎంఎం గోపి, ఏసీపీ రామకృష్ణుడు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష

పూతలపట్టు: పేదలకు జగనన్న ఆరోగ్య సురక్ష వరం లాంటిదని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. మంగళవారం పూతలపట్టు ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. వైద్యులు ప్రియాంక, ప్రవీణ, శ్రీనివాసమూర్తి, సర్పంచ్ మాసిలామణి, వైస్ సర్పంచ్ బాబురెడ్డి, నేతలు జగదీశ్వర్‌రెడ్డి, బాబురెడ్డి, రాజారత్నంరెడ్డి, పార్టీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, సచివాలయ కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దేవిక, ఎంపీడీఓ గౌరి, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ ఖాదర్‌వల్లి, షణ్ముగం పాల్గొన్నారు.

గుడిపాలలో..

గుడిపాల: చిత్తపార గ్రామ సచివాలయం ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో 411 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు రష్మిత, హరి, దిలీప్‌కుమార్, డెప్యూటీ తహసీల్దార్ కల్యాణి, సర్పంచ్‌లు చంద్రబాబు, రమ్య, ఎంపీటీసీ గోపి, వైఎస్సార్ సీపీ నేతలు శ్రీధర్‌రెడ్డి, రవియాదవ్, క్రిష్ణమూర్తిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ పాల్గొన్నారు.

ఐరాలలో..

ఐరాల: కామినాయనపల్లె సచివాలయ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యశిబిరంలో స్పెషలిస్ట్ డాక్టర్లు 475 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. వైద్యులు పూర్ణలత, మీనాసయ్యద్, అఖిల్, ఎంపీడీఓ నాగరాజు, సర్పంచ్ బవగారమ్మ, వైస్ సర్పంచ్ సోమనాథరెడ్డి, ఎంపీటీసీ పట్టాభి, నేతలు బాలకృష్ణరెడ్డి, విజయనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

బంగారుపాళెంలో..

బంగారుపాళెం: బలిజపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని నిర్వహించారు. వైద్యశిబిరంలో 347 మందికి వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మండల వైద్యాధికారి డాక్టర్ లోహిత్ చెంగల్రాయన్, స్పెషలిస్టు డాక్టర్లు లోకేష్, మైత్రి, మాధురి, ఇన్‌చార్జి తహసీల్దార్ అనీల్‌కుమార్, మొగిలివారిపల్లె సర్పంచ్ శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యురాలు శ్యామల, జయంతి సర్పంచ్ వల్లెమ్మ, దొరస్వామి పాల్గొన్నారు.

తవణంపల్లెలో..

తవణంపల్లె: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం దిగువమాఘంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు తనిఖీ చేశారు. క్యాంపులో వైద్యపరీక్షల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. శిబిరానికి వచ్చే రోగులకు అన్ని సదుపాయాలు కల్పించాలని ఎంపీడీఓ అబ్దుల్‌కలాం ఆజాద్, వైద్యాధికారులను ఆదేశించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తాజా కూరగాయలు, ఆకుకూరలు, పండి వంటల స్టాళ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ ధాత్రేయచౌదరి, డాక్టర్ మోహన్‌వేలు, డీఎల్‌డీఓ రవికుమార్, సర్పంచ్ గోపి పాల్గొన్నారు.

యాదమరిలో..

యాదమరి: మండలంలోని కొటాల సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి అనిల్ కుమార్, సీహెచ్ఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


చిత్తూరు: బీపీ పరీక్షించుకుంటున్న మేయర్ అముద


బంగారుపాళెంలో..


చిత్తపారలో..


ఐరాలలో..


కొటాల గ్రామంలో..


దిగువమాఘంలో కిట్ల పంపిణీ

వేడుకగా నవరాత్రి సంబరాలు

చిత్తూరు రూరల్: స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో మంగళవారం రాత్రి బాలాజీ సేవాసమితి ఆధ్వర్యంలో నవరాత్రి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమితి సభ్యులు ఆయనను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో సమితి సభ్యులు దీపక్, కరమ్‌సింగ్, గణపతిరామ్, బహర్‌లాల్ పాల్గొన్నారు.


విజయానందరెడ్డిని సన్మానిస్తున్న సమితి సభ్యులు

బోయకొండ గంగమ్మ సేవలో డీఆర్వో



చౌడేపల్లె: బోయకొండ గంగమ్మను చిత్తూరు డీఆర్వో రాజశేఖర్ తన కుటుంబ సమేతంగా మంగళవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ఈఓ చంద్రమౌళి స్వాగతం పలికారు. అమ్మవారికి డీఆర్వో దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పవిత్ర తీర్థప్రసాదాలను అందజేశారు.

పేదలకు నాణ్యమైన వైద్యం

– ఎమ్మెల్యే ఎంఎస్ బాబు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

పూతలపట్టు: ప్రభుత్వం పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తోందని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. మంగళవారం పి.కొత్తకోట సీహెచ్‌సీలో వైద్యాధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో సామాజిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్య కేంద్రాల రూపురేఖలు మార్చారన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండేవారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ప్రజలు 90 శాతం ప్రభుత్వ ఆస్పత్రుల వైపు మక్కువ చూపుతున్నారన్నారు. పి.కొత్తకోటలోని సామాజిక ఆరోగ్యకేంద్రానికి ఈ ఏడాది రూ.5 లక్షలు అత్యవసర అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం మంజూరుచేసిందన్నారు. వైద్యాధికారి పావని, కమిటీ కో చైర్మన్ రాజారత్నంరెడ్డి, ఎంపీడీఓ గౌరి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, సర్పంచ్ పద్మజారాణి, సుధాకర్‌రెడ్డి, నేతలు అమర్నాతరెడ్డి, నాగరాజ, ప్రవీణ్, నవీణ్ పాల్గొన్నారు.

నేడు వై ఏపీ నీడ్స్ జగన్‌పై శిక్షణ

ఐరాల: స్థానిక షాదీమహల్ వద్ద బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు హాజరుకావాలని కోరారు.

రాజరాజేశ్వరీ నమోస్తుతే!






కాణిపాకం: అన్నపూర్ణదేవి అలంకరణలో.., బంగారుపాళెం: లలితా త్రిపురసుందరిగా.. ఐరాల: గాయత్రీదేవిగా, వైఎస్ గేటు: అన్నపూర్ణదేవిగా.., గుడిపాల: అన్నపూర్ణదేవిగా..

కాణిపాకం(యాదమరి): నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి ఆలయ అనుబంధ ఆలయం శ్రీమరగదాంభికా దేవి మంగళవారం రాజరాజేశ్వరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం ఆలయంలో కుంకుమార్చన నిర్వహించి, రాత్రి అమ్మవారికి గ్రామోత్సవం నిర్వహించారు.

అన్నపూర్ణదేవి అలంకరణలో కాళికాదేవి..

కాణిపాకం గ్రామంలో వెలసిన కాళికాదేవి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త, సర్పంచ్ శాంతిసాగర్ రెడ్డి పాల్గొన్నారు.

చిత్తూరులో...

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గిరింపేటలోని దుర్గాంబ ఆలయంలో అమ్మవారు లలితాదేవిగా, కోదండ రామస్వామి ఆలయంలో కూర్మావతరం, ముత్యాలమ్మ ఆలయంలో అన్నపూర్ణదేవి అలంకారం, అంకాళపరమేశ్వరి ఆలయంలో అర్ధనారీశ్వరి అలంకారం, సాయిబాబా ఆలయంలో కాత్యాయిని దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అలాగే రాజస్థాన్ సేవా సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు చంద్రగంతా అలంకారంలో అభయమిచ్చారు.

ఐరాలలో..

ఐరాల: దేవీశరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం గ్రామ దేవత పాలేటమ్మ అమ్మవారి ఆలయంలో అమ్మవారు గాయత్రీదేవి అలంకారంలో భక్తులను కటాక్షించారు. అదేవిధంగా వైఎస్ గేటులో చాముండేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదారులుగా దిగువకామినాయనపల్లె గ్రామస్తులు వ్యవహరించారు.

బంగారుపాళెంలో..

బంగారుపాళెం: గ్రామదేవత శ్రీముత్యాలమ్మ మంగళవారం రాత్రి లలితా త్రిపురసుందరిగా భక్తులను అభయమిచ్చారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

శాకాంబరిగా వజ్రాలపురం గంగమ్మ..

వజ్రాలపురం బోయకొండ గంగమ్మ మంగళవారం శాకాంబరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు.

గుడిపాలలో..

గుడిపాల: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కందగిరి కొండ వద్ద ఉన్న శ్రీవళ్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి దేవాలయంలోని మూలస్థాన దుర్గమ్మ లలితాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పల్లూరులోని గంగమ్మ దేవాలయంలో గంగమ్మ అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.


చిత్తూరు: కాత్యాయినీ దేవిగా


గుడిపాల: లలితాదేవిగా ..





కాణిపాకం: రాజరాజేశ్వరి అవతారంలో.. బంగారుపాళెం: శాకాంబరి అలంకారంలో, చిత్తూరు: లలితాదేవిగా దుర్గమ్మ